అవినీతి అంతం సామాన్యుడి పంతం
www. netisamanyudu.com
# నేటి సామాన్యుడు
తెలుగు దిన పత్రిక THE POWER OF COMMON MAN

పబ్లిషర్స్ :-తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 2 సంచిక : 132 వెల:2 పేజీలు : 4 మే 10 శనివారం 2025




## బడిబాట కరపత్రాలను ఆవిష్కరించిన తహశీల్దార్ లావణ్య



నేటి సామాన్యుడు , యాదాద్రి ( కూరేళ్ల ) ఆత్మకూరు మండల పరిధిలోని కూరేళ్ల గ్రామ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల కూరెళ్ళ బడిబాట కరపత్రాలను మండల తహశీల్దార్ లావణ్య చేతుల మీదుగా విడుదల చేశారు . ఈ సందర్భంగా తహశీల్దార్ లావణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోధిస్తూ విద్యార్థుల ఉన్నత ప్రమాణాలను కాపాడటం కోసం ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు . కావున మన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి సర్వతో ముఖాభివృద్ధికి, విద్యాభివృద్ధికి పాటుపడుదామని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి మల్లికార్జున్ రావు , తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య , మాజీ వైస్ ఎంపీపీ భాష బోయిన పద్మ పాపయ్య , చైర్మెన్ రాములమ్మ , మాజీ చైర్మన్ గడ్డం అశోక్ , ఎర్కల స్వామి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ , ఉపాధ్యాయులు ఆనంద్ , గ్రామ ప్రముఖులు , విద్యార్థులు , తల్లిదండ్రులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# మీడియా ఎప్పుడూ ప్రజల వైపే

## టీ జే యూ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



నేటి సామాన్యుడు , యాదాద్రి ( ఆత్మకూరు ) ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ సాక్షి ఎడిటర్ ధనంజయ రెడ్డి ఇంట్లో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సోదాలు చెయ్యడం చాలా బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు . మీడియా ఎప్పుడూ ప్రజల వైపే ఉంటుందని అన్నారు . జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేసే సంస్కృతి మారాలని అన్నారు . ప్రభుత్వాలు జర్నలిస్టులకు అండగా ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ , టీ జే యూ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

## గౌడ కంఠం మాస పత్రిక సంచికను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



నేటి సామాన్యుడు , యాదాద్రి ( పల్లెర్ల ) ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన గౌడ కంఠం జాతీయ మాస పత్రిక ఎడిటర్ డా . నోముల సిద్దూ గౌడ్ సారథ్యంలో వస్తున్న మే నెల సంచికను మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా డా . నోముల సిద్దూ గౌడ్ మాట్లాడుతూ గౌడ కంఠం జాతీయ మాస పత్రిక సంచికను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గౌడ హాస్టల్ అధ్యక్షులు మోతె చక్రవర్తి గౌడ్ , తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ , డి టి ఓ పుల్లెంల రవీందర్ గౌడ్ , డాక్టర్ సాయి కిరీటి గౌడ్ , నేమూరి సాయిరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# పల్లెర్లలో జయ శంకర్ బడిబాట

## ప్రైవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య



నేటి సామాన్యుడు , యాదాద్రి ( పల్లెర్ల ) ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో జయ శంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య మాట్లాడుతూ ప్రైవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అనే నినాదంతో ముందుకు పోతున్నామని అన్నారు . ప్రైవేట్ పాఠశాలల దీటుగా మన ప్రభుత్వ బడులల్లో కూడా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు . గ్రామంలోని ప్రజలు వారి యొక్క పిల్లలను ప్రభుత్వ బడులకు పంపాలని కోరారు . గ్రామ అఖిల పక్ష నాయకులు , గ్రామ ప్రజలు , యువత సహకరించాలని పాఠశాల తరుపున కోరారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ , వేణు , అంగన్వాడీ టీచర్ నాయిని అండాలు , గ్రామ ప్రజలు , విద్యార్థులు , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## విద్యుత్ పోల్ విరిగిపడి యువకుడు మృతి





నేటి సామాన్యుడు( పొడిచేడు ) మోత్కూరు మండలంలోని పొడిచే గ్రామంలో గురువారం రోజున దుర్ఘటన చోటు చేసుకుంది పొడిచేడు గ్రామానికి చెందిన జిట్ట వెంకన్న(27) అనే యువకుడు డాక్టర్ తో పత్తి చేను చిలక దున్నుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తగిలింది దీంతో ట్రాక్టర్ పై కరెంటు స్తంభం విరిగి వెంకన్న పై పడింది ఈ ప్రమాదంలో అతను సంఘటన స్థలంలోని ప్రాణాలు కోల్పోయాడు యువకుడు అకాల మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలన చేపట్టారు ఈ ఘటనపై గ్రామస్తుల నుంచి ఫిర్యాదు అందినట్టు పేర్కొన్నారు పూర్తి వివరాలు పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు

# అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు మంత్రి పొంగులేటి



నేటి సామాన్యుడు హైదరాబాద్:: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమా చార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రకటించారు.ప్రెస్ అకాడమీ భవనాన్ని ఈ నెలాఖరులోగా ప్రారం భిస్తామని, మంత్రి అన్నారు. వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలవారీగా పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాంపల్లి ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనానికి మరమ్మతులు పూర్తి చేయించి ఈ నెలా ఖరులో ప్రారంభిస్తామని తెలిపారు. మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొంది స్తామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు, అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 42.00 కోట్లను ఫిక్స్?డ్? డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీ ఖర్చు పెడుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్ డ్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ. 22 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# సాక్షి ఎడిటర్ ఇంటిపై పోలీసుల దాడి దారుణం

## తెలంగాణా జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



నేటి సామాన్యుడు భువనగిరి టౌన్: ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ నగ రంలో సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇం టిపై ఏపీ పోలీసుల దాడి దారుణమని తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా అన్నారు. పోలీసుల దాడిని ఖండిస్తూ శుక్రవారం జిల్లా కేం ద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వాలు జర్నలిస్ట్ ల పై పెత్తనం చెలాయించాలని చూస్తున్నాయని,అక్రమ అరెస్టులతో పత్రికలు, జర్నలిస్టులను అణచివేయొచ్చన్న అపోహలో ప్రభుత్వాలు నడుస్తున్నాయని,ఎలాంటి నోటీసులు లేకుండా ఎడిటర్ ఇంటిపై పోలీసులు దాడులు చేయడం,రాజ్యాంగం కల్పించిన భావ స్వేచ్ఛా ప్రకటనపై దాడి చేయడం దారుణమని అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ప్రజలకు సేవ చేయాలే తప్ప పత్రికలు, పత్రికల ఎడిటర్లపై దాడులు చేయడం దారుణ చర్య అన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సుజావుద్దీన్,జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సిరిల్, టి జె యు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,టి జె యు జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సిబిల్ స్కోర్ ఉంటేనే రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులు అనడం సరికాదు



నేటి సామాన్యుడు ( మోత్కూర్) రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ తో ముడిపెట్టడం నిరుద్యోగ యువకులను మోసం చేయడమే అని మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం రోజున పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలు ఎగోడుతున్న పారిశ్రామికవేత్తలకుబడా బాబులకు కాంట్రాక్టర్లకు బ్యాంకులుప్రభుత్వాలు వత్తాసు పలుకుతూ వారు దొంగలు అని తెలిసిన వారు అడిగిందే తడువుగా వందల కోట్ల రూపాయలు ఎలాంటి పూచికత్తులు లేకుండా రుణాలు ఇస్తున్నప్పుడు బడుగు బలహీన వర్గాల వారికి రుణాలు ఇస్తానికి మాత్రం ప్రభుత్వాలు కొర్రీలు పెట్టడం ఏ మాత్రం సబబు కాదని ఆయన అన్నారు అంతేకాకుండా గతంలో తీసుకున్నటువంటి వ్యక్తిగత రుణాలకు ప్రభుత్వం ఇప్పుడు యువ వికాసం ఇచ్చే రుణాలకు మెలిక పెట్టే ఆలోచనను విరమించుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నాం కార్యక్రమంలో మండల ఎస్సీ మోర్చా కొంపల్లి గణేషు మాజీ ప్రధాన కార్యదర్శి రధారపు మల్లేశంసీనియర్ నాయకులు చిందం శ్రీనివాస్ లెల్లెల బాల నర్సయ్యమండల నాయకులు బూత్ అధ్యక్షులు వేముల దశరథ గుంటి సతీష్ పైళ్ల సతీష్ బండ నరసింహసుతారపు వెంకన్న కక్కరేని మల్లేష్ నాయని ఉపేందర్ఈట్టబోయిన అంజయ్య బత్తిని సతీషు కడమంచి సైదులు ఆళ్ల శివప్రసాద్ ముక్కాముల గణేష్ శ్యామల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ఎల్లేని సుధాకర్ రావు



నేటి సామాన్యుడు చిన్నంబావి: తగరం కృష్ణ ఆహ్వానం మేరకు తగరం దయ్యం నరసింహ కొడుకు సుబ్బు కళ్యాణం మంచిరేవుల గ్రామం. గండిపేట మండలం. రంగారెడ్డి జిల్లాలో ని ఏఎస్ ఫంక్షన్హాల్లోజరుపుకొని కొప్పునూరు గ్రామంలోని స్వగృహంనందుజరుపుకుంటున్న రిసెప్షన్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జ ఎల్లేని సుధాకర్ రావు వారితోపాటు చిన్నంబావి మండలఅధ్యక్షుడు జగ్గారి శ్రీధర్ రెడ్డి.ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తిజానీకొప్పునూరు గ్రామ బిజెపి పార్టీ నాయకులు తగరం ఉగ్ర నరసింహ.నంది శేఖర్ రెడ్డి, హిట్లర్ నరసింహ,వడ్డేమాన్ కమిషనర్ నరసింహ, వకీల్ బాలకిష్టి. తగరం గోవిందు, వీపనగండ్ల నాగేంద్రం, తగరం ఉదయ్ కుమార్, తగరం ఈశ్వర్,తగరం శివ. తగరం నాని పాల్గొన్నారు.

## గొంగిడి మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోర్తాల రమణారెడ్డి



నేటి సామాన్యుడు. ఆలేరు: ఆలేరు పట్టణ కేంద్రంలోని గురువారం రోజున స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర తెలంగాణ తొలి ఉద్యమ నాయకుడు, డిసిసిబి మాజీ చైర్మన్ రాష్ట్ర టాస్క్ వైస్ చైర్మన్, గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు గొంగిడి మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానించిన, బి ,ఆర్ ఎస్ పార్టీ ,సీనియర్ నాయకులు, మోర్తాల,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గొంగిడి మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన ఆలేరు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



నేటి సామాన్యుడు. ఆలేరు: ఆలేరు పట్టణ కేంద్రంలోని గురువారం రోజున స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర తెలంగాణ తొలి ఉద్యమ నాయకుడు, డిసిసిబి మాజీ చైర్మన్ రాష్ట్ర టాస్క్ వైస్ చైర్మన్, గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు గొంగిడి మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య వైస్ చైర్మన్ మేరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్ మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పో రెడ్డి శ్రీను వాస్,మోర్తాల,రమణారెడ్డి మాజీ ఏఎంసి చైర్మన్, జూకంటి జూకంటి శంకర్,త మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ జి నాగరాజు మాజీ ఏఎంసీ డైరెక్టర్ కుండ సంపత్,తునికి గణేష్, తదిరులు పాల్గొన్నారు

## సీతారాంపురం గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నేటి సామాన్యుడు గుండాల: మే 9 యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో 1981 82 బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది ఎం ఏ రహీం అధ్యక్ష వహించగా ఈ కార్యక్రమానికి 50 మంది పూర్వ విద్యార్థిని విద్యార్థుల 44 సంవత్సరాలు తర్వాత ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకోవడం పూర్వ విద్యార్థినీ విద్యార్థులు ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు ఇప్పుడున్న వయసుకు 10 సంవత్సరాల వయస్సు వెనుకకు వచ్చాం అని పూర్వ విద్యార్థులు ఎంతో ఆనందంలో మునిగిపోయారు వీరి యొక్క ఉపాధ్యాయ గురువులు దీపక్ రెడ్డి పిఈటి దయాకర్ రెడ్డి ఉపాధ్యాయ గురువులను ఆహ్వానించి వారిని గౌరవించి ఆశీర్వచనం తీసుకున్నారు ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు గిరి వర్ధన్ పాల్గొనగా ఈ సందర్భంగా న్యాయవాది రహీం మాట్లాడుతూ మన సీతారాంపురం పాఠశాలలో మనం ఎన్నో విద్యాబుద్ధులు నేర్చుకున్నాం మనం కూడా ప్రయోజకులం అయ్యాం అందుకు ఈ ఎంతోకొంత తోడ్పాటు చేద్దాం అని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో బండ సోమయ్య మల్లారెడ్డి నర్సిరెడ్డి సోమిరెడ్డి మల్లేష్ నరేందర్ బక్కయ్య పాండు మహేశ్వరి విమల నర్సిరెడ్డి వీరితో మిత్ర విద్యార్థి బృందం పాల్గొని విజయవంతం చేసినారు

## ఎమ్మెల్యే పెళ్లి రోజు సందర్భంగా పాటిమెట్ల క్రాస్ రోడ్ లో ఉచిత మజ్జిగ పంపిణీ



నేటి సామాన్యుడు ( పాట మెట్ల ) మోత్కూరు మండలం పాటిమట్ల క్రాస్ రోడ్డు లో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు-యాదమ్మ ల పెళ్లి రోజు సందర్భంగా ఎన్నేళ్లు గడిచిన చెదరని మీ బంధం ఇలాగే నిలవాలి కలకాలం అదే మాకు ఆనందం అనినిత్యం పేద ప్రజల బతుకుల బాగు కోసం ఆలోచించే మీకు మీ యొక్క పెళ్లి రోజు సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పేద ప్రజలకు మజ్జిగ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడ్డగూడూర్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మనగొంటి జోజి మాజీ సర్పంచ్ పేలపూడి మధు సీనియర్ నాయకులు గుండా రాములుబర్రె వెంకన్నమెరుగు నర్సింహా రెడ్డి చల్ల యాదయ్య ఎస్.కె జహంగీరు కురిమెటి ఎల్లయ్య ఎల్లు ఎల్లారెడ్డి నాగపూరి శ్రీశైలం జోడిదర్ లక్ష్మిఅన్నెపర్తి పుషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బునాదిగాని కాల్వను పునః ప్రారంభించి పూర్తి చేయాలి

### హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడు చెడే ప్రవీణ్ కుమార్



నేటి సామాన్యుడు( మోత్కూర్) బునాదిగాని కాలువను త్వరగా ప్రారంభించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ మోత్కూరు మండల అధ్యక్షుడు చేడే ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు శుక్రవారం రోజునమోత్కూర్ లో విలేకరులతో మాట్లాడారు బీబీనగర్ మండలం ముక్త అనంతరం నుంచి బీబీనగర్ భువనగిరి వలిగొండ మోటకొండూర్ ఆత్మకూర్ (ఎం) మోత్కూర్ అడ్డగూడూర్ మండలాలకు సాగునీరు అందించాలని 2005లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన బునాది గాని కాలువను ప్రభుత్వాలు మారినా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు అనేక పార్టీలు అనేక ఉద్యమాల అనంతరం ఈ కాల్వ ను పూర్తి చేసేందుకు రూ 267 కోట్లను మంజూరు చేసిందని టెండర్లు పూర్తి అన్నారు కానీ పనులు ప్రారంభించడంలో తాశ్చర్యం జరుగుతుందన్నారు వెంటనే పనులు ప్రారంభించాలని ఈ కాలువ ద్వారా సుమారు 5000 ఎకరాలకు నీరందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు

నేటి సామాన్యుడు
THE POWER OF COMMONMEN

# పాకిస్థాన్ ముష్కరుల కాల్పుల్లో అసువులు బాసిన తెలుగు జవాన్






నేటి సామాన్యుడు హైదరాబాద్/ముంబై, : ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండకు చెందిన శ్రీరామ్‌నాయక్, జ్యోతిబాయి దంపతుల ఏకైక సంతానమే మురళీనాయక్ (23).మురళీనాయక్ చిన్నతనంలోనే ఈ కుటుంబం బతుకుదెరువు కోసం ముంబై వెళ్లింది. అక్కడి ఘట్‌కోపర్ ప్రాంతంలో శ్రీరామ్‌నాయక్ కూలిపనులు చేస్తూ మురళిని చదివించాడు. మురళి 4వ తరగతి వరకు ముంబైలోనే చదువుకున్నాడు. ఆ తర్వాత ఉన్నత చదువులన్నీ ఏపీలో పూర్తిచేశాడు. భారత సైన్యంలోకి వెళ్లాలని మురళికి చిన్ననాటి నుంచి కోరిక ఉండేది. తన కోరికను నెరవేర్చుకునేందుకు తల్లిదండ్రులను ఒప్పించి మళ్లీ ముంబై వెళ్లి నాసిక్‌లోని డియోలాలిలో ఆర్మీ శిక్షణ తీసుకున్నాడు. 2022లో అగ్నివీర్‌గా ఇండియన్ ఆర్మీలో చేరాడు. మురళికి మొదట అసోంలో పోస్టింగ్ రాగా, తర్వాత పంజాబ్‌లో విధులు నిర్వర్తించాడు. యుద్ధ సమయంలో అతనికి యూరీలో విధులు కేటాయించారు. పాకిస్థాన్ ఉగ్రవాదుల చొరబాటు దుశ్చర్యను అడ్డుకునే క్రమంలో మురళి అసువులుబాసాడు.

**చేస్తే జవాన్‌గానే.. చస్తే దేశం కోసమే:** 'నాన్నా నేను ఆర్మీకి తప్ప.. మరో ఉద్యోగం చెయ్యను. చేస్తే జవాన్‌గానే చేయాలి.. అవసరమైతే దేశం కోసం ప్రాణాలు విడువాలి. నా శవంపై జాతీయ జెండా కప్పాలి. ఇవే నా కోరికలు.. నా ఆశయాలు' అంటూ చిన్ననాటి నుంచే మురళీనాయక్ ఇండియన్ ఆర్మీపై మక్కువ పెంచుకున్నాడు. భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల మధ్య మురళీనాయక్ శుక్రవారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు యురిలో జరిగిన ఎదురుకాల్పుల్లో వీరమరణం పొందాడు. ఇంతటి దేశభక్తి కలిగిన యువ సైనికుడు మురళీనాయక్ ముష్కరులను ఎదుర్కొంటూ అతి చిన్న వయసులోనే దేశంకోసం ప్రాణాలు అర్పించాడు. 'ఒక్కరోజైనా సైనికుడిగా బతకాలి' అనే అతని దేశభక్తి.. యావత్తు దేశప్రజల్లో స్ఫూర్తిని నింపింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత.. పాకిస్థాన్‌తో జరుగుతున్న యుద్ధంలో చొరబాటుదారులతో పోరాడుతూ అసువులు బాసాడు.

**అమ్మవారి జాతర కోసం సొంతూరికి..** తమ స్వస్థలమైన కల్లితండాలో అమ్మవారి జాతర కోసం ఈ నెల 2న మురళీనాయక్ తల్లిదండ్రులు వచ్చారు. అక్కడ వారు జాతర పనుల్లో ఉండగానే కొడుకు అసువులు బాసాడనే దుర్వార్త తెలిసి, దుఃఖసాగరంలో మునిగిపోయారు. తల్లి జ్యోతిబాయి కొడుకును తల్చుకుంటూ విలపించిన తీరు.. చూసేవారి గుండెలను తడిమింది. కొడుకు జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కండ్లలోంచి వస్తున్న కన్నీటిని అదిమిపడుతున్న ఆ తండ్రిని చూసి, ఊరంతా బోరున విలపించింది. ఎప్పుడూ దేశం, ఆర్మీ, యుద్ధం గురించి కబుర్లు చెప్పే స్నేహితుడు వీరమరణం పొందాడని తెలుసుకున్న అతని మిత్రుల కన్నీటిని ఆపడం ఎవరితరమూ కాలేదు. కల్లితండా సమీప గ్రామాలు, తండాలవాసులు వచ్చి మురళీనాయక్‌కు కన్నీటి నివాళులు అర్పించారు. ముంబై ఘాట్‌కోపర్ వార్డు నంబర్ 133లో మురళీనాయిక్‌కు సంతాపం తెలుపుతూ బ్యానర్లు ఏర్పాటు చేసి, స్థానికులు శ్రద్ధాంజలి అర్పించారు.

**వీరజవాన్‌కు ప్రముఖుల నివాళి:** యూరి ఉగ్రదాడిలో వీరమరణం పొందినది తెలుగు జవాన్ అని తెలుసుకున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు బాధిత కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. మురళీనాయక్ వీరమరణంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. మురళీనాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ప్రతిపక్ష నేత జగన్ ఎక్స్ వేదికగా నివాళులు అర్పించారు. దేశరక్షణ కోసం పాకిస్థాన్ ఉగ్రవాదులతో పోరాడి అసువులు బాసిన బంజారా ముద్దుబిడ్డ మురళీనాయక్ ప్రాణ త్యాగం అజరామరమని మాజీ ఎంపీ వినోద్‌కుమార్ కొనియాడారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మురళీనాయక్‌కు ఎక్స్ వేదికగా సంతాపం ప్రకటించారు.

**మురళీనాయక్‌కు అశ్రు నివాళి: కేటీఆర్:** ఉగ్రవాదులతో పోరాడి అసువులు బాసిన వీరజవాన్ మురళీనాయక్ మృతికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. భారతీయుల రక్షణ కోసం అమరుడైన మురళీనాయక్‌కు జోహార్ అని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని కోరుకున్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు.